# ముఖ్యమంత్రి కార్యాలయం

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన - 3 తేది:19.05.2015

ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 'ఓవర్సీస్ స్కాలర్ షిప్ స్కీమ్' అనే పేరుతో కొత్త కార్యక్రమానికి రూపకల్పన చేసింది. ప్రస్తుతం దళిత విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమం అమలులో వుంది. అదే తరహాలో మైనారిటీలకు కూడా ఆర్థిక చేయూత అందించాలని సిఎం చెప్పారు. మైనారిటీల కోసం ప్రవేశపెట్టిన 'ఓవర్సీస్ స్కాలర్ షిప్ స్కీమ్' కోసం ఈ ఏడాది రూ. 25 కోట్లు కేటాయించారు. విద్యావంతులైన మైనారిటీలు మరింత ఉన్నత చదువుకోసం విదేశాలకు వెళ్లాలంటే, చాలా మందికి ఆర్థిక స్థోమత వుండదు. అలాంటి వారికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఎస్సి, ఎస్టి, మైనారిటీ, బిసి విద్యార్థులను ప్రోత్సహించాలని కూడా సిఎం అధికారులకు చెప్పారు.

**సిపిఆర్ఓ టు సియం**